ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from hyderabad

సంపుటి : 14 సంచిక : 78 ఆదివారం 08.11.2026 ఎడిటర్: పి.వెంకటరమణ పేజీలు : 04 వెల : 05

ఎల్‌నినో ముప్పు..
రైతులు అప్రమత్తంగా ఉండాలి

- ఆరుతడి పంటల సాగుకే ప్రాధాన్యం ఇవ్వండి
- రానున్న ఎనిమిది నెలలు గడ్డు పరిస్థితులు
- రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- డిసెంబర్‌లో కాళేశ్వరం, గోదావరి, కృష్ణా జలాలపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు
- నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలి
- హైదరాబాద్ నుంచి లగచర్ల వరకు పారిశ్రామిక హబ్
- కొడంగల్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లతో పనులు
- స్థానిక యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు: సీఎం





రైతులకు మెరుగైన ధరే లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో ఆధునిక సైలోలు
- ధాన్యం నిల్వకు అత్యాధునిక సదుపాయాలు - తేమ తగ్గించి నాణ్యమైన ధాన్యానికి అధిక ధర - నిర్మాణం, నిర్వహణ వ్యయాలపై మంత్రి సమీక్ష

హైదరాబాద్, సామాజిక తెలంగాణ : రైతులు తమ ధాన్యాన్ని వెంటనేఅమ్ముకోకుండా మంచి ధర వచ్చేంత వరకు నిల్వ చేసుకునేందుకు ఆధునిక సైలోలు (భారీ గిడ్డంగులు) నిర్మించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నిల్వలో నష్టాల్ని తగ్గించి, రైతు లకు మెరుగైన ధరల్ని అందించాలనే లక్ష్యంతో.. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో ఆధునిక సైలోలు ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఇందులో భాగంగా ధాన్యం తేమను పరీక్షించడంతో పాటు శుభ్రపరచడం, ఆరబెట్టడం, నిల్వ చేయడం వంటి సదుపాయాలన్నింటిని ఒకే ప్రాంగణంలో తీసుకువచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. శనివారం సచివాలయం లో నిర్వహించిన సమావేశంలో సై లోల ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. వీటికి అవసరమైన నిధులు, నిర్వహణపై చర్చించారు.అప్పుడే కోసిన వరి ధా న్యంలో సుమారు 25 శాతం తేమ ఉ టుంది. ఆరబెట్టే, భద్రంగా నిల్వ చేసే సదుపాయాల్లేక చాలా మంది రైతులు అప్పటి మార్కెట్ ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది. సైలో కేంద్రాల్లో శాస్త్రీయంగా ఆరబెట్టే నిల్వ చేసే వీలుంటే.. రైతులు ధర అనుకూలించినప్పుడు ధాన్యాన్ని అమ్ముకోవచ్చు. ధాన్యాన్ని శాస్త్రీయంగా ఆరబెట్టే తేమను సుమారు 12 శాతానికి తగ్గిస్తే క్వింటాకు రూ.5,000 నుంచి రూ.5,500 వరకు ధర పలికే అవకాశం ఉంటుంది. జేఎస్ఆర్, ఆర్ఎస్ఆర్ హెచ్ఎంటీ వంటి వరి రకాలకు దేశీయ, విదేశీ మార్కెట్లలో ఆదరణ పెరుగుతోంది' అని పేర్కొన్నారు.

7 లక్షల ఇళ్లు మంజూరు చేశాం



మహబూబాబాద్, సామాజిక తెలంగాణ: ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు. డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. సిమెంట్ కంపెనీలతో చర్చించి బస్తా రూ.230కే అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, అర్హులైన పేదలం దరికీ విడతల వారీగా ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. అనంతరం 150 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి సీతక్క కోరారు.

వికారాబాద్, నవంబర్ 07(సామాజిక తెలంగాణ) :



ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ నీటితో సాగయ్యేఆరుతడి పంటలనే ఎంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాబోయే ఎనిమిది నెలలు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని, రైతులు పంటలు వేసే ముందు నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని కోరారు. కష్టకాలంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వికారాబాద్ జిలా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మేగా రైతు మేళా, పాలి శ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సీజన్‌లో వర్షాలు తక్కువగా కురవడం, ఎండల తీవ్రత పెరగడంతో రానున్న రోజుల్లో నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటి నుంచి వచ్చే జూలై వరకు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని విజప్తి చేశారు.రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు గోదావరి, కృష్ణా జలాల వినియోగంపై డిసెంబర్‌లో రెండు మూడు రోజుల పాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్రంగా చర్చిస్తామని వెల్లడించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరిస్తామన్నారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం ద్వారా అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై వస్తున్న విమర్శలకు స్పందిస్తూ మేడిగడ్డ బ్యారేజ్ దెబ్బతినడంతో కన్నెపల్లి పంపులు పనిచేయడం లేదని వివరించారు. మేడిగడ్డ గేట్లు మూసి 16 టీఎంసీల నీటిని నిల్వ చేసినప్పడే పంప్‌హౌస్‌లోకి నీరు చేరుతుందని చెప్పారు. తుపాకులగూడెం వద్ద నీటిని నిల్వ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోస్తున్నామని, ఖమ్మం జిలాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని వినియోగిస్తున్నామని వివరించారు. నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారన్న విమర్శలను తోసిపుచ్చారు.పాలమూరు జిలాలో దశాబ్దాలుగా తాగు, సాగునీటి సమస్యలు పరిష్కారం కాలేదని, ఆశించిన స్థాయిలో పరిశ్రమలు కూడా రాలేదని సీఎం పేర్కొన్నారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాలు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు మేలు జరిగేదన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తయి ఉంటే నల్గొండ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారమయ్యేదని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా చేవెళ్ల, వికారాబాద్, తాండూరు ప్రాంతాలకు నీటిని అందించాలనే లక్ష్యంతో గతంలో పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.కొడంగల్ ప్రాంతాన్ని పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు. హైదరాబాద్ నుంచి లగచర్ల వరకు పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు విమానాశ్రయం నుంచి కొడంగల్ వరకు 250 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయని, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పనులు వేగంగా సాగుతున్నాయని, భూములిచ్చిన రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం చెల్లించి భూసేకరణ చేపట్టామని వెల్లడించారు.కొడంగల్‌ను విద్యా, వైద్య రంగాల్లోనూ అభివృద్ధి చేస్తామని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, నర్సింగ్, వెటర్నరీ, లా కళాశాలలతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సైనిక్ స్కూల్ ఏర్పాటు ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచే అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దుతామని చెప్పారు. రూరల్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ (RARE)లో భాగంగా విద్యా, పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేస్తూ రూ.10 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.





మచర్ల లో దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ



ఆర్మూర్,నవంబర్ 07 (సామాజిక తెలంగాణ):ఆలూర్ మండలం మచర్ల గ్రామంలో ఆరు నెలల లోపు వయస్సు గల దూడలకు నట్టల నివారణ మందులు వేయించే కార్యక్రమాన్ని సర్పంచ్ కట్ట నర్సయ్య మల్లవ్వ ఆధ్వర్యంలో, పశువైద్యురాలు రోజశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పశువైద్యురాలు రోజశ్రీ మాట్లాడుతూ..దూడల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ మందులు ఎంతో అవసరమని తెలిపారు. నట్టల సమస్య వల్ల దూడల ఎదుగుదల మందగించడంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. పశువుల పెంపకందారులు సకాలంలో నట్టల నివారణ మందులు వేయిస్తూ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.సర్పంచ్ సర్పంచ్ కట్ట నర్సయ్య మల్లవ్వ మాట్లాడుతూ.. గ్రామంలో పశుసంపద అభివృద్ధి,రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పశువులకు అవసరమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సంజీవ్,జగదీశ్, రాము తదితరులు పాలుగొన్నారు.

రాంబాబు నాయక్ ను కలిసిన వడ్త్య రమేష్



సామాజిక తెలంగాణ నవంబర్ 7 : ఎస్ 10 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండతెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్టీ ఎస్సీ కమిషన్ మెంబర్ నేనావత్ రాంబాబు నాయక్ పదవి విరమణ పొందిన తర్వాత బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు పలు కీలక అంశాలు చర్చించారు అనంతరం నేనావత్ రాంబాబు నాయక్ బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెండ్లిపాకల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు రాంబాబు, పరమేష్ ఉన్నారు

హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమం



ఆర్మూర్,నవంబర్07 (సామాజిక తెలంగాణ)భక్తి,సేవ,సమానత్వానికి ప్రతీకగా ప్రతి శనివారం జంజి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది.ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఆలయానికి వచ్చే భక్తులకు ప్రేమాభిమానాలతో అన్నప్రసాదం అందించడం ఎంతో సంతోషకరమైన విషయం.అన్నదానం అనేది సర్వదానాల్లోకెల్లా గొప్పదానం.ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టడం,వారి ముఖంలో చిరునవ్వు చూడటం నిజమైన దైవసేవ.ఈ పవిత్రమైన సేవా కార్యక్రమంలో భక్తులు, దాతలు,సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ దాత తమ్మి శ్రీనివాస్,ఆలయ కార్యనిర్వాహణాధికారి రఘునాథ్, చైర్మన్ రేగుల సత్యనారాయణ మిగతా డైరెక్టర్లు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

నలంద లో ఘనంగా దీపావళి వేడుకలు



ఆర్మూర్,నవంబర్ 07 (సామాజిక తెలంగాణ):ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లో గల నలంద హైస్కూల్‌లో శనివారం దీపావళి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క విశిష్టత, ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి,చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని తెలియజేశారు.విద్యార్థులు భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలుసుకునేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని కాలుష్య రహితంగా సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారుఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందాన్ని,ఐకమత్యాన్ని, సాంస్కృతిక విలువలను పెంపొందించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.

చర్లగూడెం గ్రామ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు



సంగారెడ్డి జిల్లా 7, నవంబర్ (సామాజిక తెలంగాణ) : కంది మండలం చర్లగూడెం గ్రామ ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సర్పంచి ముష్టి లక్ష్మి భూమయ్య. చెడు పై మంచి సాధించిన విజయానికి, చీకటి పై వెలుగు ప్రసరించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులకు కలిసి దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో, సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని, టపాసాలు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ దీపావళి ప్రతి ఇంటా సిరి సంపదలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు నింపాలని, గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సర్పంచి ముష్టి లక్ష్మి భూమయ్య ఆకాంక్షించారు.

ఉలిగేపల్లి తిమ్మన్న చెరువును వెంటనే నింపాలి



ఆలూరు ప్రకాష్ గౌడ్, మధుసూదన్ బాబు, జి. గోపాల్, కె. కృష్ణయ్య, రాజోలి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) నవంబర్ 7 : మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలోని తిమ్మన్న చెరువును వెంటనే నీటితో నింపాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం మధ్యాహ్నం ఉలిగేపల్లి గ్రామస్తులతో కలిసి రైతులు స్వయంగా తవ్వన కాలువను జేఏసీ నాయకులు పలిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా ర్యాలంపాడు కాలువ కారణంగా తిమ్మన్న చెరువుకు నీరు చేరడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని, దీంతో గ్రామ రైతులు సాగునీటి పరంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.రైతులు తమ సొంత ఖర్చులతో కాలువ తవ్వుకుని నీటి సమస్య పరిష్కారానికి ప్రయత్నించారని పేర్కొన్నారు. మిగిలిన కాలువ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి తిమ్మన్న చెరువును నింపాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉలిగేపల్లి గ్రామస్తులతో కలిసి రైతాంగ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాఘవాచారి,

వెంకట్ రెడ్డిపై చర్యలు..
తీసుకొనిబదిలీ చేయాలి

- గద్వాల పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం



డోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక) నవంబర్ 07: గద్వాల పీజీ సెంటర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. కళాశాల అభివృద్ధి, విద్యార్థుల అడ్మిషన్ల పెంపు, నాణ్యమైన విద్యాబోధనపై ప్రిన్సిపాల్ తగిన శ్రద్ధ చూపడం లేదని పేర్కొన్నారు.శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని పీవీఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ సమయపాలన పాటించడం లేదని, ఇష్టానుసారంగా కళాశాలకు వచ్చి వెళ్తున్నారని ఆరోపించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నప్పటికీ, అడ్మిషన్ల పెంపునకు ఎలాంటి ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.కళాశాలలోని వివిధ కోర్సుల్లో సీట్లకు అనుగుణంగా విద్యార్థుల చేరికలు లేకపోవడంపై అందోళన వ్యక్తం చేశారు. తెలుగు విభాగంలో 120 సీట్లకు 40 మంది, ఇంగ్లీష్‌లో 120 సీట్లకు 29 మంది, కంప్యూటర్ సైన్స్‌లో 80 సీట్లకు 12 మంది, ఎంకామ్‌లో 120 సీట్లకు 57 మంది, ఎంబీఏలో 120 సీట్లకు 70 మంది మాత్రమే చేరినట్లు తెలిపారు.అంతేకాకుండా, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని, అర్హత లేని వారితో పాఠాలు బోధిస్తున్నారని ఆరోపించారు. . లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పీవీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, ప్రవీణ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్, విద్యార్థి సంఘాల నాయకులు సురేందర్, రామాంజనేయులు, మహేష్ పాల్గొన్నారు.

పళ్ల నిరీక్షణకు తెర..
అన్నదాతల కళ్లలో ఆనందం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషితో నిర్వాసితులకు పరిహారం
- 22 మంది రైతులకు రూ.1.21 కోట్ల రూపాయల చెక్కుల పంపిణీ



సామాజిక తెలంగాణ గోపాల్ పేట్ / పేదుల నవంబర్(7) : పళ్ల తరబడి పరిహారం కోసం ఎదురుచూస్తున్న తమకు శుక్రవారం పరిహారం అందడంతో పేదుల గ్రామానికి చెందిన అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ, కృషి వల్లే తమకు నష్టపరిహారానికి సంబంధించిన చెక్కులు అందాయని పది పళ్ల నాట్ నిరీక్షణకు తెరపడిందని, తమ కష్టాన్ని అర్థం చేసుకుని పరిహారం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు పేదుల రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన బాధిత రైతులకు శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరపున మంజూరైన నష్టపరిహారం పరిహారం చెక్కులను పంపిణీ చేశారు గ్రామానికి చెందిన 22 మంది రైతులకు సంబంధించి మొత్తం 9.28 ఎకరాల భూమికి రూ.1 కోటి 21 లక్షల పరిహారాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు రైతుల కన్నీళ్లు తుడవడం.. వారి కష్టాల్లో అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించడానికి ప్రాధాన్యతనిస్తూ చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పదుల మండల అధ్యక్షులు సుభేందర్ రెడ్డి, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు సత్యశీలారెడ్డి, జిల్లా నాయకులు వాడల పర్వతాలు, జయపాల్ రెడ్డి, ఎస్ ఎస్ యు ఐ ఉమ్మడి గోపాల్ పేట్ అధ్యక్షులు జానకి రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణయ్య, గొల్లపల్లి సర్పంచ్ సంతోష, భాస్కరరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అన్నం పెట్టే రైతును ఆదుకోలేని అసమర్థ ప్రభుత్వం

- కరెంటు చాలక, నీళ్లు పారక ఎండిన పంటలు
- అధికార పార్టీ వారైతే అర్హత లేకున్నా ఇందిరమ్మ ఇల్లు
- బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



సామాజిక తెలంగాణ గోపాల్‌పేట, నవంబర్ (07) : రైతులకు సరిపడా కరెంటు, నీళ్లు అందించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోయి గోస పడుతున్నారని, కరెంటు చాలక, నీళ్లు పారక కళ్ల ముందే ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లు పడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మందలంలోని బుద్దారం పాటిగడ్డ తండాకు చెందిన అంగోతు రాములు నాయక్ (కాంగ్రెస్ వార్డు సభ్యులు) తనకున్న ఎకరాల పొలంతో పాటు ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని వానాకాలం బోరు ద్వారా వరి పంట సాగు చేశాడు. పంట చేతికి వచ్చే దశలో ట్రాన్స్‌ఫార్మర్ తరచూ మరమ్మతులకు గురికావడం, చాలీచాలని కరెంటుతో పంటకు నీళ్లు అందక మూడు ఎకరాలు ఎండిపోయింది. చేను ఎండి, చేసిన అప్పు మిగిలింది.ఇది తెలిసిన నిరంజన్ రెడ్డి శనివారం తండాకు వెళ్లి ఎండిన పంటను చూసి చలించారు. బాధిత రైతును పరామర్శించి, ఓదార్చారు. వ్యక్తిగతంగా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కలెక్టర్‌కు లేఖ రాసి ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చేస్తామని భరోసా ఇచ్చారు.పంట ఎండిపోయి బాధపడుతుంటే పార్టీ నాయకులు పరామర్శించలేదని, నిరంజన్ రెడ్డి పరామర్శించి, ధైర్యం నింపి, ఆర్థిక సాయం అందించడం పట్ల బాధిత రైతు రాములు నాయక్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. మాట్లు అని అధికారం ఇస్తే నిండా ముంచారని, స్వయంగా కాంగ్రెస్ వారే బాధపడడం బాధ కలిగించిందన్నారు. అడగకున్నా అనేక సంక్షేమ పథకాలు అందించిన ఆత్మ బంధువు కేసీఆర్ అని, అలాంటి గొప్పనైన కరెంటు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.పాటిగడ్డ తండాకు చెందిన పాత్లావత్ సునీత ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా,

ఆమె పేరు ఎల్-1లో ఉన్నది. మంజూరు లెటర్‌లో మాత్రం ఆమె పేరు స్థానంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల మరొక పేరు చేర్చడంతో సునీతకు అన్యాయం జరిగింది. ఈ విషయం బాధితురాలి కుటుంబ సభ్యులు నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, సునీతకు చెందిన కూలి, శిథిలావస్థలో ఉన్న పెంకుటిల్లును ఆయన పరిశీలించారు. కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయమై లబ్ధిదారులకు బదులు పార్టీకి చెందిన వారికి మంజూరు చేయడం జరుగుతుందని, దీనితో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్లావత్ ఉషా, ఉప సర్పంచ్ రజని, మొగులాలు, డి.సి.ఎం.ఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, రైతు బంధు మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, జంపా నాయక్, శ్రీనివాసులు నాయక్, పాండు నాయక్, చంద్రూనాయక్, రాందాస్ నాయక్, పూల్యానాయక్, సురేష్ నాయక్, ఓంకార్, నాగరాజు, నారాయణరావు, శేఖర్, గోపాల్‌రావు తదితరులు ఉన్నారు.



సీఎంను కలిసిన కొమిరెడ్డి కరం

సామాజిక తెలంగాణ శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ప్రతినిధి: కోరుట్ల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హైకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు కొమిరెడ్డి కరం తెలిపారు.



డంపింగ్ యార్డు ఎత్తివేతకై రిలే నిరసన దీక్షలు

- జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత
- పోరాట కమిటీ (జేపీసి) చైర్మన్ షేక్ షావలి
- మచ్చ బొల్లారం చెత్తను జవహర్ నగర్ లో డంప్ చేయడానికి రాంకి కంపెనీ సంస్థకు భూ కేటాయింపు
- చర్యలు చేపడితే ప్రజాగ్రహం చవిచూడక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించిన జేపీసి



జవహర్ నగర్ సామాజిక తెలంగాణ జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యపై ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో జేపీసి చైర్మన్ షేక్ షావలి మాట్లాడుతూ, డంపింగ్ యార్డు ఎత్తివేతకై నవంబర్ 15 నుండి రిలే నిరసన దీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించారు.జేపీసి చేపట్టిన ప్రజా ఆందోళన ప్రభావం వల్లనే ఎం.పి. ఈటల రాజేందర్ పాదయాత్ర, డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అఖిలపక్ష కార్యక్రమాలు జరిగాయని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు రోడ్డుపైకి రాకపోతే నాయకులు కదిలే వారు కాదని, ఇది జేపీసి పోరాటానికి దక్కిన మొదటి విజయమని తెలిపారు. జేపీసి ఏ పార్టీకి వ్యతిరేకం కాదని,ఏ నాయకుడికి అనుకూలం కాదని పేర్కొన్నారు. 30 గ్రామాలకు చెందిన 40లక్షల మంది ప్రజల ఆరోగ్యం, భద్రత కొరకు పోరాడుతుందని గుర్తుచేశారు. నవంబర్ 3న నాగారం ఎంపైర్ గార్డెన్ లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో చర్ల పూల్ల కాకుండానే 108 రోజుల ప్రణాళికను ప్రకటించడాన్ని జేపీసికి అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు.ఎం.పి. ఈటల రాజేందర్ అయితే డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్, నిధులు, పర్యావరణ అనుమతుల రద్దుపై స్పష్టత కొరవడిందని తెలియజేశారు. దీనిపై అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ 15 రోజుల్లో సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించేలా చేయాలని కోరారు. గడువు తీరితో సహా డంప్ తరలింపు ప్రణాళికను లిఖితపూర్వకంగా ప్రకటించకపోతే, రిలే దీక్షల తర్వాత కలెక్టరేట్ ముట్టడి, ప్రభావిత ప్రాంతాల్లో పాదయాత్రలు దశలవారీగా చేపడతామని తెలిపారు.2026, నవంబర్ 7, శనివారం రోజున కీసర సర్కిల్, జవహర్ నగర్ జేఏచ్ఎంసీ, నీలం రాంచంద్రయ్య భవనంలో చైర్మన్ షేక్ షావలి అధ్యక్షతన జరిగిన జేపీసి కో-కన్వీనర్ల సమావేశంలో పలు భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందించుకోవడం జరిగింది.ఈ పత్రికేయుల సమావేశంలో గుర్తుచేశారు. శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో, చేపట్టే దీక్షలకు అన్ని వర్గాల ప్రజలతో పాటు, అధికారులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులు మద్దతుతో కూడిన సంపూర్ణ చేయూత, తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తాళం రాష్ట్రం చేతిలో ఉంచుకొని, తాళంచెవి కేంద్రం చేతిలో పెట్టుకొని ఉన్న ఇరుపక్షాలే డంప్ యార్డు సమస్య తలువు తెరవాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపీలు మాత్రం ఒకరిమీద ఒకరు నెట్టివేసుకొని సాగదీతకు, ప్రజల మరణానికి, వారి అనారోగ్యాలకు కారణం మవుతున్నారని మండిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టి, మోసపుచ్చే తప్పుడు కార్యాచరణ, ప్రణాళికలను తీవ్రంగా ఖండించారు. తలుపు తెరవకపోతే తలుపు బద్దలుగొట్టేది ప్రజలే అనే విషయాన్ని గ్రహించాలని, లేనియెడల కేంద్ర, రాష్ట్ర పాలకులు బాధిత ప్రజల చేతిలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మరోవైపు ఒక ప్రముఖ దినపత్రికలో మచ్చ బొల్లారంకు చెందిన చెత్తను జవహర్ నగర్ డంప్ కు తరలించడానికి, కలెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు గుట్టుచప్పుడు కాకుండా 168 సర్వేలో ఉన్న అన్ని ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లుగా జరుగుతున్న ప్రచారం లలో ఏ మాత్రం నిజం ఉన్నా, దానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎం.పి. ఈటల రాజేందర్, అధికార కాంగ్రెస్ ప్రతినిధి వజ్రేష్ యాదవ్ లే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.జేపీసి గౌరవ సలహాదారులు రావల్ కోల్ నర్సింహ్మ గౌడ్, కోశాధికారి శివబాబు, కో-కన్వీనర్లు బీఆర్ఎస్ కొండల్ ముదిరాజ్, ఆలూరి రాజశేఖర్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గద్దర సదానందం, సిపిఐ శివనారాయణ, జేఎస్ఎస్ జెర్రి యాకస్వామి, టిజేఎస్ బర్గాయి ఆంజనేయులు, టిఆర్ఎస్ మేక లలిత యాదవ్, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై మల్లేష్, బహుజనసత్త బండకింది సింగరాయ గౌడ్, పిడిఎం జాన్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మహ్మద్ పాషామియా, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ న్యూడెమోక్రసీ జయసుధ, పిడిదళిత్ (బిముక్తి) గడిపే సునీత, బహుజన రక్షణ సమితి మహ్మద్ జావేద్, జర్నలిస్ట్ కొన్న వేణు, టీయుసిఐ వి. ప్రవీణ్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

నవోదయ మోడల్ పాఠశాలలో

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



చింతపల్లి నవంబర్06 (సామాజిక తెలంగాణ) : చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్‌రోడ్డు సమీపంలోని నవోదయ మోడల్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ఎస్ఐ రామమూర్తి, కుర్మేడు గ్రామ సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయక్ గొల్లపల్లి సర్పంచ్ అనంతుల శ్రీను గౌడ్,మాజీ ఎంపిటిసి ఉప్ప శ్రీశైలం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన పలు రకాల వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులలో చదువుతో పాటు సృజనాత్మకత, స్వయం ఉపాధి ఆలోచనలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు విద్యతో పాటు వివిధ రంగాలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,వంశీకృష్ణ,పాండు, రాజు, సంధ్యారాణి,కావ్య,మాలతి,అప్పన్న, మౌనిక, రాణి, శ్రావణి,మమత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి రూ.80 వేల ఆర్థిక సహాయం



చింతపల్లి నవంబర్,07(సామాజిక తెలంగాణ) : చింతపల్లి మండలంలోని వీటీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కీర్ ఇటీవల ప్రమాదానికి గురైన నేపథ్యంలో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుతో పాటు నగదు కలిపి మొత్తం రూ.80 వేల ఆర్థిక సహాయాన్ని విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యలో రాణించడం ద్వారా జీవితంలో మంచి స్థాయికి చేరుకుని స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రమాదానికి గురైన విద్యార్థిని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఎంఈఓ అంజయ్య, చింతపల్లి పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణా మండలంలో మంత్రి వాకిటి శ్రీహరి పర్యటన



నవంబర్ 7 , కృష్ణ (సామాజిక తెలంగాణ) : రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందాలనేదే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని, స్థానిక రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధికి పట్టం కట్టాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. శనివారం కృష్ణా మండలంలో మంత్రి వాకిటి శ్రీహరి పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా ధైరోడ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంత్రి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కృష్ణా మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు , గురజాల గ్రామానికి నూతనంగా నిర్మించిన జీటీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పదవులు లేదా కుర్చీలు ఏవీ శాశ్వతం కావని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా గెలిచాక ప్రజలకు జవాబుదారీగా ఉంటూ మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. వెనుకబడిన మండలాలను పచ్చగా, సస్యశ్యామలంగా మార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ మన పక్కనే పారుతున్న కృష్ణా, భీమా నదుల్లో నీళ్లను నిలుపుకోవడానికి ఒక బ్రహ్మాండమైన ఆలోచన గతంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎందుకు రాలేదని తీవ్రంగా ఆరోపించారు. గురజాల రోడ్డుతో పాటు ఆసుపత్రి, కృష్ణా మండల కేంద్రంలో రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తున్నామని గుర్తుచేశారు. తెలంగాణలోని ప్రతీ పేద కుటుంబానికి రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన 6 కిలోల సోనా మసూరి బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు కూడా తమ ప్రాంతానికి బడ్జెట్ నుంచి ఎంత నిధులు వస్తున్నాయో తెలుసుకొని నిలదీసే అవగాహన పెంచుకోవాలని, పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కే బి హెచ్ బి 15 వ పేజ్ లో

రోడ్డును తెరిచిన సిఎంసి అధికారులు



కూకట్‌పల్లి సామాజిక తెలంగాణ : కైలాపూర్ 15వ ఫేస్ రెయిన్బో విస్టా వెనకాల రోడ్డును తెరవాలని గత వారం రోజుల కిందట సేటీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఫిర్యాదు మేరకు ఈరోజు సిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి రోడ్డు తెరవడం జరిగింది. కే బి హెచ్ బి ఫోర్ ఫేస్ నుంచి వచ్చే వాహనదారులు ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది అని తెలియజేయడం జరిగింది.దీనిపై స్థానికులు జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ని అభినందించడం జరిగింది.

విద్యాభివృద్ధికి దివిస్ సేవలు అభినందనీయం



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, నవంబర్ 7 : . విద్యాభివృద్ధికి దివిస్ లేబరేటరీస్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ఏ ఏ బి ని చైర్మన్ పి. సత్తమ్మ అన్నారు. శుక్రవారం రోజున చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దివిస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం, కంటి పరీక్షలు మరియు రాత పుస్తకాల లను పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ జయంతి కుమార్, డాక్టర్ నవీష్ గార్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మరియు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం చే విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. 1,75,776/- రూపాయల విలువ గల ఫ్రీత పుస్తకాలను ఏపీపీసీ చైర్మన్ సత్తమ్మ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రాంబాబు, అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు దివిస్ ప్రతినిధులు బి. గోపి, జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముదుమల్ గ్రామ సర్పంచ్ బాలరాజ్ .. తన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవంబర్ 7 , కృష్ణ (సామాజిక తెలంగాణ): కృష్ణా మండల పరిధిలోని ముదుమల్ గ్రామ సర్పంచ్ బాలరాజ్ తన అనుచరులతో కలిసి శనివారం తీలర్ఎస్ పార్టి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు మరియు గ్రామాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.పార్టీలో చేరిన సర్పంచ్ బాలరాజ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికే మంత్రి వాకిటి శ్రీహరి అందిస్తున్న సహకారంతోనే కాంగ్రెస్‌లో చేరినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దుర్గామాతకు సమర్పించిన ఒడిబియ్యంతో మహా అన్నదానం



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, నవంబర్ 7 : చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ దుర్గామాత అమ్మవారికి భక్తులు సమర్పించిన ఒడిబియ్యంతో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. నవరాత్రుల్లో మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యాన్ని అన్నప్రసాదంగా తయారుచేసి పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పెద్ది కృష్ణ, గోశిక బలరాజు, సూరపల్లి శివ, ఉత్సవ అధ్యక్షులు గోలి శ్రీను, ప్రధాన కార్యదర్శి బత్తుల యశ్వంత్ మాట్లాడుతూ.. అమ్మవారికి నవరాత్రుల్లో సమర్పించిన ఒడిబియ్యంతో అన్నదానం చేపట్టడం పవిత్రమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు.అన్ని దానాల్లో అన్నదానానికి విశిష్టమైన స్థానం ఉందని, అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.శ్రీ మార్కండేయ దేవాలయ అధ్యక్షులు బడుగు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి గోశిక బాలనర్సింహా, ధర్మకర్తలు, దేవస్థాన కమిటీ సభ్యులు, పద్మశాలి యువజన సంఘం సభ్యులు, చేనేత సహకార సంఘం సభ్యులు, భావనారుషి కళానికేతన్ సభ్యులు, దుర్గామాత దీక్షా భక్తులు, మాత్మమండలి సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.కార్యక్రమ నిర్వహణకు తోడ్పడిన దాతలు, దుర్గామాత దీక్షా భక్తులు, మాత్మమండలి సభ్యులు, భావనారుషి కళానికేతన్ సభ్యులు, పద్మశాలి యువజన సంఘం, చేనేత సహకార సంఘం, దేవస్థాన కమిటీ, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.అమ్మవారి చీరల వేలంపాటలో మహిళల ఉత్సాహంకరమైన రాత్రి వేడుకల్లో భాగంగా భక్తులు దుర్గామాతకు సమర్పించిన చీరలను వేలం వేశారు. అమ్మవారి చీరలను సొంతం చేసుకునేందుకు మహిళలు ఉత్సాహంగా ముందుకొచ్చారు. ఒకరితో మరొకరు పోటీపడుతూ వేలంపాటలో పాల్గొని చీరలను కైవసం చేసుకున్నారు. మహిళల ఆసక్తి, పోటాపోటీ వేలంపాటతో కార్యక్రమం సందడిగా సాగింది.లక్కీ డ్రాలో చేనేత పట్టు చీర, పట్టు శాలువాఅమ్మవారికి సమర్పించిన చేనేత పట్టు చీర, చేనేత పట్టు శాలువా కోసం ప్రత్యేకంగా లక్కీ డ్రా నిర్వహించారు. ఇందులో చేనేత పట్టు చీరను గోశిక కరుణాకర్–సుమతి దంపతులు, చేనేత పట్టు శాలువాను పాశోజు వెంకటాచారి గారు గెలుచుకున్నారు. లక్కీ డ్రా విజేతలను దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించారు.

బ్రాహ్మణ సంఘం కమిటీ హాల్



సామాజిక తెలంగాణ నవంబర్ 7 : ఎస్ 10 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వరు దేవరకొండ జిల్లా నల్గొండ దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ బంధువులకు శుభవార్త నేడు ఎన్నో ఏళ్లుగ ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ మన భవన నిర్మాణంలో భాగంగా స్టేట్ వేయడం ప్రారంభించేందుకు సంతోషిస్తున్నాం ఈ కార్యక్రమంలో భాగస్తులైన బంధువులందరికి మనసా వాచా కర్మణా సంఘం సభ్యుల అందరి తరపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ ఈరోజు సాయంకాలం 5 గంటలకు నూతన భవనం వద్ద అందరూ సమయపాలన పాటించి రావాలని కోరుతూమీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ కుర్మెట రవి ప్రసాద్ శర్మ మరియు కాంట్రాక్టర్ బ్రహ్మశ్రీ కుర్మేట వంశీకృష్ణ శర్మ గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తిగ ప్రధాన కార్యదర్శి గంపా ప్రవీణ్ కుమార్ శర్మ కార్య నిర్వాహ దీక్షలు ఉపాధ్యక్షులు బహుగానం చంద్రశేఖర్ శర్మ బుద్దు సాయి విశ్వనాథ్ శర్మ గౌరవ సలహాదారు కురుమేట భిక్షపతి శర్మ సమన్వయకర్త వైద్యుల కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

మహా మృత్యుంజయ యాగం



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, నవంబర్ 7 : ఎల్ ని నో మూలంగా ఏర్పడిన వర్షాభావం కరవు పరిస్థితుల నుంచి కాపాడాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షిస్తూ చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో మహా మృత్యుంజయ యాగం శనివారం నిర్వహించారు. వేదమూర్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ యజ్ఞంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్షేత్రంలోని శ్రీ సోమనాథ మహాలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి సమర్పించారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. శ్రీ సోమనాథ క్షేత్రం చౌటుప్పల కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ, గౌరవాధ్యక్షుడు అప్పెడి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

ట్రినిటీ పారశాలలో దీపావళి సంబరాలు



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, నవంబర్ 7: ఒక దీపపు వెలుతురు చీకటిని పారద్రోలి నట్లు మన పారశాల లోని ప్రతి విద్యార్థిని విద్యార్థిని సమాజంలోని అజ్ఞానాన్ని,అహంకారాన్ని, అతి స్వార్థాన్ని, చంచలత్వాన్ని ఈ చిన్నారుల జ్ఞానం అనే వేలుగులను ప్రసరించి పారద్రోలాలని ఆకాంక్షిస్తూ త్రినిటీ విద్యాసంస్థలలోనే విద్యార్థులు దీపం ఆకారంలో (ప్రమిద) ఉండి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జినీ మంజుల, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి జి కృష్ణారావు గారు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు ప్రాథమిక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజల కష్టాలు తొలగి, సర్వ సంపదలు చేకూరాలి

-జుల్కల్ సర్పంచ్ జుబేర్



సంగారెడ్డి జిల్లా 7, నవంబర్ (సామాజిక తెలంగాణ):

కంది మండలం జుల్కల్ గ్రామ ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా శుభకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ జుబేర్. అజ్ఞానపు చీకట్లను తొలగించుకొని జ్ఞాన కాంతులను ఆహ్వానించాలనే సందేశాన్ని దీపావళి పండుగ మనకందిస్తుందని అన్నారు. ఈ దీపావళి ప్రతి ఇంటా సిరి సంపదలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు నింపాలని, లక్ష్మీదేవి అమ్మవారు గ్రామ ప్రజల పై కరుణాకటాక్షాలు అందించాలని వారు ప్రార్థించారు. బాణాసంచా కాల్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ కుటుంబ సభ్యులందరూ పండుగ నిర్వహించుకోవాలని సూచించారు.

నారాయణ పారశాలలో ఘనంగా దీపావళి వేడుకలు



వంబర్ 7 మెహదీపట్నం (సామాజిక తెలంగాణ)మొహిదిపట్నం నారాయణ హైస్కూల్ లో శనివారం దీపావళి పండుగను ప్రిన్సిపల్ శశికళ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పారశాలను నూనే దీపాలతో అందంగా అలంకరించారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీజియం గోపాల్ రెడ్డి, విజయం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శశికళ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వృద్ధురాళ్ల వరుస హత్యల కేసు ఛేదన ..

నలుగురు నిందితుల అరెస్ట్



(కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం/సామాజిక తెలంగాణ ప్రతినిధి)నవంబర్-7 : తిమ్మాపూర్ మండలం వచనూర్‌లో వృద్ధురాళ్ల వరుస హత్యల కేసును పోలీసులు ఛేదించారు. వివరాల ప్రకారం నగల కోసం ఒంటరి వృద్ధురాళ్లను ఊపిరాడకుండా చేసి హతమార్చిన కేసులో నలుగురు నిందితులను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.తిమ్మాపూర్ మండల పరిధిలోని వచ్చనూర్ గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని,వారి వద్దనున్న బంగారు,వెండి ఆభరణాలను దోచుకునేందుకు దారుణంగా హత్యలు చేసిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.మరొక నిందితుడు పరారీలో ఉన్నాడని తెలిపారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సీఐ అనిల్,ఎస్సై అరుణ్ మరియు సిబ్బంది ఈ కేసును చాకచక్యంగా ఛేదించారు.సంఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వచనూర్ గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధురాలు ఉప్పలేటి భూదమ్మ (103 సం.) ఇంట్లోకి మొదటి నిందితుడు మద్దూరి సాయి తన సహచరులతో కలిసి ప్రవేశించి,ఆమెకు ఊపిరాడకుండా చేసి హత్య చేశారు.అనంతరం ఆమె ఒంటిపై ఉన్న వెండి కడియాలు,బంగారు ముక్కుపుడకలను దొంగిలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఆమె వృద్ధాప్యం కారణంగా సహజంగానే మరణించిందని భావించి అంత్యక్రియలు నిర్వహించారు.దొంగిలించిన వస్తువులను పవన్ సహాయంతో మణికంఠ అనే వ్యక్తికి విక్రయించి నగదును పంచుకున్నారు.తొలి హత్యలో ఎవరికీ అనుమానం రాకపోవడంతో నిందితులు మరో నేరానికి పాల్పడ్డారు.అదే గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధురాలు ఉప్పలేటి లక్ష్మి అలియాస్ లచ్చవ్వ (80 సం.) ఇంట్లోకి చొరబడి, ఆమెను ఊపిరాడకుండా చేసి హత మార్చారు.ఆమె వద్దనున్న వెండి కడియాలు,బంగారు వల పూసల గొలుసు,చెవికమ్మలను అపహరించారు. వీటిలో క్కాన్నింటిని కరీంనగర్‌లో,మిగతా బంగారు నగలను హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రాంతంలో అమ్మి సొమ్ము చేసుకున్నారు.

వృద్ధురాలి అనుమానాస్పద మృతిపై లోతుగా దర్యాప్తు జరిపిన పోలీసులు,శనివారం(07-11-2026) మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో అలుగునూర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు.తిమ్మాపూర్ వైపు నుంచి వస్తున్న స్కూటీని ఆపి విచారించగా ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు.విచారణలో వచనూర్‌లో జరిగిన రెండు హత్యలు తామే చేసినట్లు వారు అంగీకరించారు.అనంతరం మూడో నిందితుడు ఎల్కతుర్తి రాజును హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని క్యాన్సర్ ఆసుపత్రి వద్ద అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారిలో నిందితులు మద్దూరి సాయి (24), తండ్రి: నారాయణ, నివాసం: వచ్చనూర్, తిమ్మాపూర్, కిన్నెర రాజు (25), తండ్రి: రాములు, నివాసం: పోరండ్ల,తిమ్మాపూర్,ఎల్కతుర్తి రాజు (25), తండ్రి: కొమురయ్య, నివాసం: కొత్తపల్లి, తిమ్మాపూర్, మానుకోల పవన్ కుమార్ అలియాస్ జాక్ (28), నివాసం: వచ్చనూర్,(మరో నిందితుడు కనపల్లి మణికంఠ (28),నివాసం: గుండ్రపల్లి, గన్నేరువరం ప్రస్తుతం పరారీలో ఉన్నాడని అన్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు & వాహనాలుటీవీఎస్ జూపిటర్ స్కూటీ (TS 02 EH 5726) బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ (TS 02 FL 4868) కాళ్ళ వెండి కడియాలు,చేతి వెండి కడియాలు, 5 మొబైల్ ఫోన్లు,ఒక ఇనుప గొట్టం, స్టీల్ పట్టుకారు.ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ్ కుమార్,తిమ్మాపూర్ సీఐ అనిల్, ఎల్ఎండీ కాలనీ ఎస్సై అరుణ్, మరియు గన్నేరువరం, చిగురుమామిడి ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.


మెగా రైతు మేళాను విజయవంతం చేయాలి

- రైతులకు నూతన సాంకేతికతపై అవగాహన
- 170కి పైగా స్టాళ్లతో భారీ అగ్రి ఇండస్ట్రియల్ ఎక్స్‌పో
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ఏడుల, గోపాల్‌పేట్ మండలాల వ్యవసాయ అధికారి రమేష్



సామాజిక తెలంగాణ గోపాల్‌పేట/ఏడుల, నవంబర్ (07) :రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతను చేరువ చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న మెగా రైతు మేళా & ఇండస్ట్రియల్ ఎక్స్‌పో - 2026ను రైతు లందరూ విజయవంతం చేయాలని ఏడుల, గోపాల్‌పేట్ మండలాల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. నవంబర్ 7వ తేదీ నుండి 09వ తేదీ వరకు మూడు రోజుల పాటు వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో ఈ మేళా జరగనుందని ఆయన తెలిపారు. నవీన వ్యవసాయం - ఆధునిక సాంకేతికత - అధిక దిగుబడులు అనే నినాదంతో ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ మేళాలో ఒకే వేదికపై రైతులకు ఉపయోగపడే ఎన్నో విశేషాలు ఉంటాయని, ఆధునిక వంగడాలు - నూతన పంట రకాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో మెలకువలు - అధిక దిగుబడికి సూచనలు, వ్యవసాయ రంగంలో సరికొత్త ఆవిష్కరణలు, పలితోధనలపై సిపుణులచే అవగాహన కల్పిస్తారని వివరించారు. 170కి పైగా స్టాళ్లతో భారీ అగ్రి ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఉచిత రవాణా సౌకర్యం, భోజన వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు.గోపాల్‌పేట్, ఏడుల మండలాలోని ప్రతి గ్రామం నుండి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై, నూతన యంత్రాలు, నూతన వంగడాల గురించి తెలుసుకొని, తమ పంటల దిగుబడిని పెంచుకునేలా ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ కోరారు.

ఇద్దరు పిల్లలతో సహా తల్లిచెరువులో దూకి ఆత్మహత్య



వరంగల్ రూరల్ నర్సంపేట ప్రతినిధి మధ్యబోయిన శ్రీధర్ : నర్సంపేట పట్టణంలోని కంటి ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తున్న యువతి ఇద్దరు పిల్లలతో సహా పాకాల చెరువులో దూకి మరణించడం జరిగిందిపోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గీసుకొండ మండలంహవేలీ గ్రామానికి చెందిన ఈరెల్లి మమత. ఆమె ఇద్దరు కుమారైలు కలిసి ఈరోజు ఉదయం పాకాల స రస్సులో తల్లి నదుముకు ఇద్దరు పిల్లల్ని చుట్టుకొని దూకి మరణించడం జరిగింది కుటుంబ కలహాల వల్ల ఆమె ఆత్మహత్య చేసుకుని ఉంటుందని ప్రచారం భర్త వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం వల్ల తను మనస్తాపం గురి అయ్యి ఆత్మహత్య చేసుకున్నట్టు గ్రామస్తులు అనుకుంటున్నారు. ఇద్దరు పిల్లలు కూతురు మరణించడంతో మమత తల్లిదండ్రులు తోకసముద్రంలో మునిగారు భర్తపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని మమత తల్లి కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చెరువులోని మృతదేహాలను వెలికి తీశారు. ఆమె మరణానికి కారణాలు తెలియాల్సి ఉందని ఖా నాపురం ఎస్ఐ కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు



శ్రీరాంపూర్,నవంబర్ 7, (సామాజిక తెలంగాణ):కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్లలో ఉంటున్నవారు తొలి దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దీపాలు వెలిగించి ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి హయంలో పేదవాళ్లకు ఇల్లు ఉండాలని ఉద్దేశంతో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో వేలాదిమంది ఉంటూ తమ జీవనాన్ని సాగిస్తున్నారు.గతంలో కొందరు అద్దె ఇంట్లో ఉండే వాళ్ళమని ప్రస్తుతం తమ సొంత ఇంట్లో దీపావళి జరుపుకోవడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామాలలో దీపావళితోపాటు ఇందిరమ్మ ఇళ్లలో నివసిస్తున్న వారు ఎంతో ఆనందానికి లోనయ్యారు.ముందల వ్యాప్తంగా భోగి పండగను కుటుంబ సభ్యులతో ఆనందాలతో జరుపుకున్నారు.

రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

- భూదేవి ఫౌండేషన్ ఫౌండర్ మానవత్వమే మా ఆశయం సేవే మా లక్ష్యం
- నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం



వరంగల్ రూరల్ చెన్నారావుపేట మండలం సామాజిక తెలంగాణ ప్రతినిధిగా మధ్యబోయిన శ్రీధర్ : భూ దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి కష్టాలో పాలుపంచుకుంటూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.సమాజంలో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత. పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు చేయూతనిస్తూ, వారి జీవితాల్లో కొంతైనా వెలుగులు నింపాలనే గొప్ప సంకల్పంతో భూదేవి ఫౌండేషన్ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది.ఒకరి కష్టంలో మనం తోడుగా నిలిస్తే అదే నిజమైన మానవత్వం.ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలనే లక్ష్యంతో భూదేవి ఫౌండేషన్ ముందుకు సాగుతోంది వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం పాపయ్య పేట గ్రామంలో భూదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ మాడూరి రామకృష్ణ గౌడ్ పేద కుటుంబాలకు పిల్లలకు వృద్ధులకు వికలాంగులకు చేనిని ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పాన్నాల నర్సయ్య,పత్తిరి రజిత, మేకల కవిత మూడు కుటుంబాలకి 2516లో చొప్పున నగదు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కండాల.చంద్రమౌళి, మరాలి. ఉప్పలయ్య, మేడి. వంశీ కృష్ణ, మేడి.సంతోష్, మేడుగు.యాకయ్య, చీనుటి. కర్ణాకర్, బాలాజీ, సమ్మయ్య మహేందర్,వేంకటమ్మ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H NO 150/2 Road no 4 Midhuni colony injapur abdulla Rangareddy dist TS 501510. printed Al kiran printers H NO 150 d No 4 abdullapurmet mandal Rangareddy dist Ts 501510.published from Podila Publication ediVenkataramans RNI No Aptel/20011/39851 mobile no 9133399979/7330899979 emailSamajikanews10@gmail.com